తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

బుధవారం
07 మే 2025

పేజీలు : 08



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- కాట్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్..
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన..

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన.**



**వరంగల్ ప్రతినిధి, మే 6(జనంసాక్షి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి, దివిటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, వారికున్న సందేహాలను నివృత్తి చేశారు.భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.ఫార్మార్ రిజిస్ట్రర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించి, వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చుతగ్గులు వారసత్వ భూములు భూ స్వభావం, తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు.

**కాట్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్**

వర్ధన్నపేట మండలం కాట్రియాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పిల్లలు క్రీడలు మరియు ఇతర సహా పాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని, తద్వారా వారి శారీరక, అభిజ్ఞ సామర్థ్యాలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థుల సజాత్మకతను పెంపొందించాలని అధికారులను సూచించారు.

**దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్ర కలెక్టర్ పరిశీలన...**

దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పనితీరు ధాన్యం నాణ్యత రైతుల అవసరాలు, డబ్బుల చెల్లింపు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీటి అందుబాటులో ఉండాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యదర్శికంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. సమస్యలు ఉన్నాయని ధాన్యం ఎగుమతి కొరకు ప్రస్తుతం ఉన్న ఒక లారీ ట్రిప్పు బదులు మరో లారీ ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అదనంగా లారీ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను చరవాణిలో కలెక్టర్ ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన**

వర్ధన్నపేట మండలంలోని మిగతా 2లో..



# నేడు ఏజెన్సీ మండలాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

- పర్యటన ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**నూగూర్ వెంకటాపురం మే 6(జనం సాక్షి):** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ములుగు జిల్లాలోని వాజేడు,వెంకటాపురం మండలాల్లో బుధవారం పర్యటించనునట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ మండలాలైన వాజేడు వెంకటాపురం మండలాల్లో మంత్రి పర్యటన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మంగళవారం పరిశీలించారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఉదయం వాజేడుమండలం, టేకులగూడెం, నాగారం,ఎడిజర్లపల్లి,వెంకటాపురం, సాత్రాపురం గ్రామంలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు మిగతా 2లో..

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి) :** రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలోని జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజలందరరు భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని చెప్పారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన రాజ్యాంగాన్ని రక్షించుకుందామని అన్నారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా తెలంగాణ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ %ఘ% గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ టీపీసీసీ పరిశీలకుడు జంగా రాఘవ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ పార్టీ బలపడాలి అంటే కార్యకర్తల కృషితోనే సాధ్యమని అన్నారు. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వరిస్తాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో పని చేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెంచాలని సూచించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల కోసం తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని ఏసమయంలో వచ్చినా స్పందిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కాకా కుటుంబం పట్టేదారులము అని, కాకా కుటుంబం మచ్చలేని కుటుంబం అని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రజిత, పీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక**

కాంగ్రెస్ అంటేనే అభివృద్ధికి మారుపేరు అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం బిమిని, కన్నెపల్లి మండలాల్లో పాలు రోడ్లను ప్రారంభించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కన్నెపల్లి మండలం సూర్జాపూర్ లో కోటి ఇరవై లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. ఎల్లారం గ్రామంలో కోటి అరవై లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. ఎల్లారం గ్రామ ప్రజలతో కలిసి సన్నబియ్యం సహాపంక్తి భోజనం చేశారు. జన్కపూర్ గ్రామంలో వరిధాన్యం మిగతా 2లో..

# రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**నడికూడ, మే 6 (జనం సాక్షి):** రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనీ,భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారమే సదస్సుల ముఖ్య ఉద్దేశం అని పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం తీసుకువచ్చిందనీ తెలిపారు. మంగళవారం రోజున భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని నడికూడ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయగా మంగళవారం మండలంలోని ముస్త్యాల పల్లి మరియు సర్వాపూర్ గ్రామాల్లో జరిగిన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చామన్నారు.అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.కొత్త చట్టం ప్రకారం కింది స్థాయి అధికారుల వద్ద తప్పు జరిగితే పైస్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ధరణిలో లేని అనేక వెసలుబాట్లు భూభారతిలో ఉన్నాయన్నారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు మిగతా 2లో..

# పార్టీ జెండా మోసిన వారికే పదవులు

**బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకే పదవులు వరిస్తాయని తెలంగాణ ఆయిల్ ఫాం కార్పొరేషన్ చైర్మన్, మంచిర్యాల జిల్లా ఇంచార్జి జంగా రాఘవ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ జెండా మోసి, పార్టీకి సేవ చేసిన వారికి మాత్రమే పదవులు దక్కుతాయని తేల్చి చెప్పారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఏఐసీసీ పెద్దలు సోనియా గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఎఐసిసి అగ్ర నేతలు గొప్ప కార్యక్రమాన్ని ప్రతి రాష్ట్రంలో అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చారని అన్నారు. మన రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సూచనలతో బెల్లంపల్లి మండలంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రస్తుతం పాలిస్తున్నటువంటి జాతీయ పార్టీలు భారత రాజ్యాంగాన్ని మార్చే దిశగా అడుగులు వేస్తున్నందున దానికి వ్యతిరేకంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి గడపగడపకు తెలియపరుస్తూ దాని యొక్క ఉద్దేశాన్ని, రాజ్యాంగం ద్వారా మనం పొందుతున్నటువంటి హక్కులను సమాజంలో ప్రతి గడప గడపకు తెలియజేయాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలు, ఈరోజు మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసి ఆనాడు మనకు స్వాతంత్రం తీసుకొచ్చింది కాబట్టే ఈ రోజు మనమంతా ఇంత స్వేచ్ఛగా బతుకుతున్నామని అన్నారు. గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర గల కుటుంబం అన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ, మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎన్నడు మర్చిపోవద్దని, ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి కుటుంబం నుంచి ఒక వారసున్ని జవాన్ లాగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు సింగతి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్, సహకార సంఘం చైర్మన్ చింతం స్వామి, టిపిసిసి మెంబర్ సిహెచ్ శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పేరం రజిత, టిపిసిపి సెక్రెటరీ నూకల రమేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి, నాయకులు దూడం మహేష్, ముత్తే భూమన్న, దుర్గం గోపాల్, మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

వర్ధన్నపేట, ఉప్పరపల్లి, రామవరం గ్రామాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అయితే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిరుపేదలకు అందేలా జరగాలని అధికారులకు ఆదేశించారు. అలాగే రామవరం గ్రామంలో కలెక్టర్ నేరుగా గృహిణి తో మంచినీటి సరఫరా సక్రమంగా అవుతుందా అని అడుగగా, చివరి ఇంటి వరకు ప్రతిరోజు మంచినీరు అందుతుందని వారు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గైర్హాజరైన వైద్యులపై తాకీదులు జారీ చేయాలని సూపరింటెండెంట్ రామ్మూర్తిని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డబ్ల్యూ ఎస్ డి ఈ శ్రీనివాస్, తహసిల్దార్ విజయసాగర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీలిమ హాస్పిటల్ ను సందర్శించిన బిఆర్ఎస్ బృందం



**బచ్చన్నపేట మే 6 ( జనం సాక్షి):** జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పార్టీలకు అతీతంగా ఘట్కేసర్ లో నీలిమ హాస్పిటల్లో ఉచిత సేవలు అందిస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు అని బచ్చన్నపేట మండల బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం హాస్పటల్ ను సందర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్యం సేవలు అందిస్తున్న ఎమ్మెల్యేకు హాస్పటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు

## రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి

అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని తెలిపారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గ్రామ రెవెన్యూ పరిధిలో త్వరలోనే ఫ్లెక్సీ ల రూపంలో ఏర్పాటు చేస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఇంత పకడ్బందీగా సరళమైన పద్ధతిలో నిర్వహించడం చారిత్రాత్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. నారాయణ, తాసిల్దార్ జి. నాగరాజు, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కన్నెపల్లి, బిమిని మండలాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కన్నెపల్లి మండల తాజామాజీ జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు, బిమిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కన్నెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామాంజనేయులు, కన్నెపల్లి మండల మాజీ కో అప్షన్ సభ్యుడు అంకుస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు ఏజెన్సీ మండలాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని, అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీ ఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడి వెంకటయ్య జ్ఞాపకార్థం సాయి భోజన్

**బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కీర్తిశేషులు మేడి వెంకటయ్య జ్ఞాపకార్థంగా మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ నిత్య దాతలు మేడి పున్నం చెంద్రు, పుష్పలీల ఇచ్చిన ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు,



అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్, దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ**

చెన్నారావుపేట, మే 6(జనం సాక్షి): ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు అందించవలసిన సేవల గురించి వైద్య సిబ్బందికి వివరించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా అందించాలని కోరారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు వాటి నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు.క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు. సఖి సిబ్బంది వారు అందించు సేవలపై వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో సహకరించి అవసరమైన వారికి సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య పర్యవేక్షకులు ప్రేమలత, సువార్త , సఖి సిబ్బంది స్వప్న, శోభారాణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహ సంఘాలను బలోపేతం చేద్దాం.. నవ సమాజాన్ని నిర్మిద్దాం..

- **గూగుల్ మీట్‌లో డిఆర్డిఓ కౌసల్యా దేవి...**

**చెన్నారావుపేట, మే 6(జనం సాక్షి):** స్నేహ సంఘాలను బలోపేతం చేద్దాం నవ సమాజాన్ని నిర్మిద్దామని గూగుల్ మీట్ లో డిఆర్డిఓ కౌసల్యా దేవి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన 14 నుండి 18 సంవత్సరాల బాలిక స్నేహ సంఘాలనుద్దేశించి డిఆర్డిఓ కౌసల్యాదేవి, అడిషనల్ డిఆర్ డిఓ రేణుక దేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ, ఏపిఎం ఈశ్వర్, సీసీలు, వివోఏల



సహకారంతో 12 స్నేహ బాలిక సంఘాలకు తమ చరవాణి ద్వారా గూగుల్ మీట్ సందేశం ఇచ్చారు. రాబోయే అద్భుత ఆరోగ్య సమాజాన్ని గ్రామీణ ప్రాంతాల నుండి అందించాలనే సంకల్పంతో స్నేహ సంఘాల ద్వారా అడల్సన్ బాలికలచే గ్రూపులను ఏర్పాటు చేసి వారికి సేఫ్టీ, సెక్యూరిటీ, సస్టైనబులిటీ, న్యూట్రిషన్, హెల్త్, హైజెనిక్, విద్య, పర్సనాలిటీ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్, ఇన్ఫీరియారిటీ, జెండర్, సొసైటీ పట్ల అవగాహన ఇలాంటి ప్రత్యేక అంశాలతో ఈ సమ్మర్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని లైన్ డిపార్ట్మెంట్స్ ఆరోగ్యము, విద్య, అంగన్వాడి, పోలీస్ శాఖలు సమన్వయంతో స్నేహ సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి క్లస్టర్ నుండి సీసీ శ్రీలత, పాపయ్య పేట క్లస్టర్ నుండి సుజాత, అమీనాబాద్ క్లస్టర్ నుండి మాణిక్యం, చెన్నారావుపేట క్లస్టర్ నుండి కట్టయ్య, జల్లి క్లస్టర్ నుండి మంజుల, ఆయా గ్రామాల వివోఏలు అశోక్, శ్యామ్, పర్వీన్, మంజుల, హైమ, జ్యోతి, లత, అస్మ, సుధ, బాలిక సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులను వినియోగించుకోవాలి



**నడికూడ, మే 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాలను రైతులు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవతో భూభారతి రెవెన్యూ చట్టం అమలు పైలెట్ ప్రాజెక్టుగా నడికూడ మండలాన్ని ఎంపిక చేశారన్నారు. ఈనెల 7న పులిగిల్ల, కౌకొండ 8న చర్లపల్లి, నడికుడ, 9న నార్లాపూర్, రాయపర్తి, 10 న వరికోల్, కంఠాత్మకూర్ గ్రామాలలో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఆయా గ్రామాల సభలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు హాజరై భూ భారతి రెవెన్యూ చట్టం ప్రజలకు వివరిస్తూ చైతన్య పరచాలని కోరారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య



**మరిపెడ మే 6 (జనంసాక్షి):** అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ ( ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సిపిఐ (ఎం) మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా నాయకులు గునుగంటి మోహన్, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ సభ్యులు కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, దొంతు మమత, తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ న్యాయం చేస్తాం

**గణపురం, మే 06 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ భూపాలపల్లి కేతికే ఓసి త్రీ భూసేకరణ కొరకు ప్రాథమిక ప్రకటన మంగళవారం పరుశురాంపల్లి లో ఎ 428.10 గంటల భూములపై గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఆర్డీవో హాజరైనారు. ఆర్డీవో మాట్లాడుతూ రైతుల భూములవిషయంలో ప్రచురించిన ప్రాథమిక ప్రకటనలు ఎ 428.10 గుంటల ప్రాథమిక ప్రకటన భూసేకరణ జాబితాను గ్రామస్తులకు చదివి వినిపించడం జరిగింది. తదుపరి ఇట్టి ప్రాథమిక ప్రకటనలపై అభ్యంతరం ఉన్నట్లయితే వ్రాత పూర్వకంగా భూపాల్ పల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి ఆఫీసులో సమర్పించగలరని తెలిపినారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుర కవి సత్యనారాయణ స్వామి, ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వాసం భిక్షమయ్య, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్, రెవెన్యూ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసరావు, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, ఆర్ఐ దేవేందర్, రెవెన్యూ సర్వేయర్ నిరంజన్, గ్రామ స్పెషల్ అధికారి, రెవిన్యూ పాల్గొన్నారు.






## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్

**చిట్యాల మే 6(జనంసాక్షి):** అన్నదాతలు విధిగా ప్రోగ్రామ్కు హాజరై రైతునేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వీరు నాయక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు అవసరమైన సలహాలు సూచనలు చేశారు. మార్కెట్లో వరి ధాన్యాన్ని పరిశీలించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని నవాబుపేట గ్రామంలో పొన్నం అశోక్ వరి క్షేత్రంలో విత్తనం ఉత్పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వీరు నాయక్ మాట్లాడుతూ రైతులు పంటల సాగులో సరైన సమయానికి కలుపు యాజమాన్యం అవసరం అన్నారు. కలుపు నివారణకు వివిధ మార్గాలను ఎన్నుకొని, రసాయన మందులు ఉపయోగించే విధానములో సరైన మం దును మోతాదును పాటించి అధిక దిగుబడులు పొందాలన్నినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఏఈవోలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పుష్కరాలవల్ల క్షేత్రవాసుల కష్టాలు



**కాళేశ్వరం,మే06,(జనంసాక్షి):** ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు మే15 నుండి 26 వరకు జరుగనుండడంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే సరి అయిన ప్రణాళిక లేకుండా హడావుడిగా పనులు ప్రారంభించడంతో కాళేశ్వరం ప్రజలకు కష్టాలు తప్పట్లేదు. ఆరు నెలల ముందు నుండే ప్రారంభించాల్సి పనులను రెండు నెలల ముందు ప్రారంభించడంతో ఆ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది.గత రెండు నెలలుగా దుమ్ముధూళితో పాటు కరెంట్ లేక అష్టకష్టాలు పడుతున్నారు.అసలే ఎండాకాలం ఆపై కరెంట్‌లేక ఉక్కపోతతో పిల్లలు,వృద్ధులు వడ దెబ్బ బారిన పడుతున్నారు.ఆర్చి నిర్మాణానికి అడ్డంగా కట్టెలు కట్టడం వల్ల గోదావరికి వెళ్ళే ప్రజలు నడవడానికి దారిలేక అవస్థలు పడుతున్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఇసుక కుప్పలు, కంకర, సిమెంటు బస్తాలు దర్శనమిస్తున్నాయి. వాటితో ఏర్పడే దుమ్ముతో ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న గృహాలన్నీ దుమ్ము పేరుకుపోయి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు.పన్నెండు రోజులు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకై ఏర్పాట్లు చేస్తున్న అధికారులు శాశ్వతంగా ఉండే గ్రామ ప్రజల పై దృష్టి సారించకపోవడం శోచనీయం.



## భూభారతి సదస్సులతో భూసమస్యలపై అవగాహన



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**స్టేషన్ ఘనపూర్, మే 06 (జనంసాక్షి) :** భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. మండలంలోని రాఘవాపూర్, థానేదార్‌పల్లిలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారా నికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని అన్నారు.ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ అధికారులకు క్షేత్ర స్థాయిలో ఎవరెవరికి ఎలాంటి భూసమస్యలు ఉన్నాయో అవగాహన వస్తుందన్నారు. అధికారులు దరఖాస్తులనుపరిశీలించి, వెరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పిం చాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే సహాయం కోసం ప్రత్యేక సహాయకేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజోలు ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభం



**మహబూబాబాద్ బ్యూరో, మే 06(జనంసాక్షి):** మంగళవారం రాజోలు ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాలతో వేసవి సెలవులలో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా ఈరోజు నుండి ఈ నెల 20వ తారీకు వరకు ఉదయం 8 గంటల నుండి 10 గంటల 30 నిమిషాల వరకు గేమ్స్, యోగ, డ్రాయింగ్, డాన్స్, మెడిటేషన్, మోరల్ వాల్యూస్, కమ్యూనికేషన్, ఇంగ్లీష్ గ్రామర్, తెలుగు గ్రామర్ తదితర విషయాలు నేర్పించడం జరుగుతుందనీ అన్నారు. కావున పరిసర విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దామోదర్, మోహన్, సురేష్, వసంత, ప్రభాకర్, పిడి కాశీనాథ్ మరియు స్టేషన్ గుంర్రాతిమదుగు రాఘవేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి



**స్టేషన్ ఘనపూర్, మే 06 (జనంసాక్షి) :** ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్నని డిఇఒ కార్యాలయంలో బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో సత్కరించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు నిర్వహి స్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తున్నారని,టెక్నో,ఐఐటి, డిజిటల్ , స్పెషల్ తరగతుల పేరుతో కేరళ ఉపాధ్యా యులతో చదువు చెప్పిస్తామని గ్రామాలలో, తండాల లో ప్రచారం నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగ్, యూనిఫాం, టై, బెల్టు పాఠశాల ఆవర ణంలో అమ్మకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘించి కౌంటర్ పెట్టి విక్రయిస్తే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఉండాలని కోరారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ గుగులోతు చంద్రభాను ఉన్నారు.

# ఆందోళన వద్దు... ఆదుకుంటాం...

• ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, మే 6 (జనంసాక్షి):** అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన మొక్క జొన్న రైతులను అన్ని విధాలుగా ఆదు కుంటామని, రైతులు ఎలాంటి ఆందోళ న చెందవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మొగిలిచర్ల శివారులో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగి మొక్కజొన్న చేలు,రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నలు, పొట్టుతో ఉన్న మొక్కజొన్న కంకులు తగులపడ్డాయి. మంగళవారం నష్టపోయిన రైతులను, భారీ అగ్ని ప్రమాదానికి కాలిపోయిన మొక్కజొన్న పం టలను, రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్న కల్లాలను రైతులు, అధికారులతో కలిసి పరకాల శాస నసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను రైతుల నుండి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు.పంట నష్ట పోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు.నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు.



## కాళేశ్వరం చేరుకున్న సరస్వతి మాత విగ్రహం



**కాళేశ్వరం, మే06,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వ రంలో జరిగే సరస్వతీ పుష్కరాల సందర్భంగా వి ఐ పి ఘాట్ లో ప్రతిష్ఠించనున్న సరస్వతి మాత విగ్రహం కాళేశ్వరం చేరుకుంది. తమిళనాడు మహాబలిపురంలో దేవాదాయశాఖ అధికారులు తయారీ చేయించిన విగ్రహం రోడ్ మా ర్గం ద్వారా కాళేశ్వరం చేరింది.పెద్ద విగ్రహం కావటంతో దానిని అలాగే తీసుకువచ్చిన వాహనంలో ఉంచారు. విగ్రహం నెలకొల్పే గద్దె నిర్మాణ పనులు పూర్తి అయ్యాక విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షులుగా తాళ్ల భవాని రఘు



**చెన్నారావుపేట, మే6 (జనంసాక్షి):** బిజెపి మండల ఉపాధ్యక్షులుగా తాళ్ల భవాని రఘు ను నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. మం డలంలోని లింగాపురం గ్రామానికి చెందిన తాళ్ల భవానికి రఘును మండల ఉపాధ్యక్షు లుగా నియమిస్తున్నట్లు మంగళవారం ని యామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భవాని రఘు మాట్లా డుతూ బిజెపి మండల ఉపాధ్యక్ష పదవి అప్పగించినందుకు జిల్లా అధ్య క్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలంలో బిజెపి పార్టీని మరింత బలో పేతం చేస్తానని తెలిపారు.

## గాలి వానకు నేలారాలి నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**భీమదేవరపల్లి మే06 (జనంసాక్షి):** ఈదురు గాలులతో కూడిన వా నకు మామిడి కాయలు నేలపాలు కావడంతో రైతు లబోదిబో మంటున్నాడు భీమదేవరపల్లి మండలంలోని సోమవారం సాయం త్రం ఉన్నట్లుండి ఉరుములు, మెరుపులతో విపరీతమైన ఈదురు గాలులు వీశాయి. విపరీతంగా రాళ్ల వర్షం కురిసి కొప్పూర్ గ్రామా నికి చెందిన గద్ద కుమారస్వామికి ఉన్నటువంటి ఐదు ఎకరాలు మామిడి తోటలో కాయలు నేల రాలాయి.అసలే ఈ ఏడాది అంతా మాత్రమే కాసిన గాలి వానకు పూర్తిగా కాయలు నేలరాలడంతో తీ వ్ర ఆవేదన వ్యక్తం చేశాడు, సంబధిత అధికారులు గ్రామాల్లో పర్య టించి,నష్టపోయిన రైతులను నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి రైతులను ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

## డీఈఓను సన్మానించిన గోరంట్ల యాదగిరి



**స్టేషన్ ఘన్పూర్, మే 06 (జనంసాక్షి):** జనగాం జిల్లా నూతన విద్యాశాఖ అధికారి భోజన్నని జనగాం జిల్లా మండల విద్యా వనరు ల కేంద్ర కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా నాయకులు గోరం ట్ల యాదగిరి ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ నూతన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన భోజన్నని జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయ ంలో మంగళవారం గోరంట్ల యాదగిరి ముదిరాజ్ మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేసారు. జనగామ జిల్లా కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా నాయకులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ ఈ సం దర్భంగా సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్య లను విద్యా శాఖ అధికారికి వివరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఏపీవో శ్రీధర్, సమగ్ర శిక్ష ఉ ద్యోగుల సంఘం రాష్ట్ర బాధ్యులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా భాగిర్తిపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

• ఆడబిడ్డ వివాహాది ఖర్చులకు క్వింటాల్ బియ్యం, నగదు వితరణ

**రేగొండ, మే 06 (జనంసాక్షి):** నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి కాంగ్రెస్ గ్రామ కమిటీ శ్రేణులు క్వింటాల్ బియ్యం నగదు వితరణ చేసి అండగా నిలిచారు. మంగళవారం మండలంలోని భాగిర్తిపేట గ్రామానికి చెందిన దాసరి సంతోష, కీ.శే.దాసరి రాజయ్య దంపతుల చిన్న కూతురు సంగీత వివాహానికి కాంగ్రెస్ గ్రామ కమిటీ శ్రేణులు క్వింటాల్ బియ్యం, రూ.6500 నగదు, వివాహానికి కావాల్సిన వంట సామాగ్రి అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే ఇం కా ముందు ముందు ఏ విధమైన అవసరం ఉన్న మేము అండగా ఉంటాం అంటూ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పెళ్లి కూతురు సంగీతకి వారు శుభాకాంక్షలు తెలిపారు.తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి సాయం చేయడానికి ముందుకు వచ్చిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంగీత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆడబిడ్డకు అండగా సాయం చేయడానికి ముందుకు వచ్చి ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీని, నాయకులను భాగిర్తి పేట గ్రామ ప్రజలు అభినందించారు.ఈ వితరణ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వెంకటస్వామి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



పెరుమాండ్ల తిరుపతి గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సాబీర్‌అలీ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెండెల ఉపేందర్, హను మన్ ఆలయా కమిటీ చైర్మన్ మాటూరి తిరుపతి గౌడ్, దడిగేల దేవేందర్, పసు నూటి ఓదెల మల్లయ్య, కోటంచ ఆలయ కమిటీ డైరెక్టర్ బండి మల్లయ్య, శ్రీపతి రవి, దొగ్గెలరవి, పసులసంపత్,యూత్ నాయకులు జీవన్, కిరణ్,జక్కి పాల్గొన్నారు.

## శత జయంతి ఉత్సవాల పోస్టర్ల విడుదల




**బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి):** ఎంసీపీఐయూ వ్యవస్థాపక నేత, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి ఉత్సవాల పోస్టర్లను మంగళవారం బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో విడుదల చేశారు. ఈసందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్య దర్శి దుర్గం లక్ష్మి మాట్లాడుతూ మద్దికాయల ఓంకార్ ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్ని ముందు వరుసలో ఉండి నడిపించిన మహోన్నతమైన కమ్యూనిస్టు అన్నారు. వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన పేదల పెన్నిదని, నియోజకవర్గ ప్రజల సమస్యలే కాకుండా యావత్తు రాష్ట్ర ప్రజల సమస్యలను అసెంబ్లీలో వినిపించిన గొప్ప వ్యక్తని అన్నారు. వామపక్ష పార్టీలు ఐక్యం కావాలని తపించారని అన్నారు. ఆయన చరిత్ర అనిర్వచనీయ మైనదని, అజరామరమైనదని, తరాలైన మర్చి పోనిదని, అందరికీ ఆదర్శనీయమైనదని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర మహిళా సమాఖ్య మండల కార్యదర్శి కామెర పద్మ, దుర్గం రాజేశ్వరి, దుర్గం మల్లేష్, దుర్గం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం కోసం పాటుపడదాం



డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధాకర్ నాయక్

**బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి):** క్షయ రహిత సమాజం కోసం అందరం పాటుపడ దామని డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధాకర్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో క్షయ నిర్ధారణ ఏసీఎఫ్ వాహన శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయరహిత సమాజంకోసం అందరూ కృషి చేయాలని కోరా రు. నెన్నెల మండలంలోని మారుమూల గ్రామాలను దృష్టిలో ఉంచుకొని శిబిరము ఏర్పాటు చేశామన్నారు. ఏ వయసు వారికైనా క్షయ లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కార్యకర్తను గాని, ఆసుపత్రి సిబ్బందికి గాని తెలియచేయాలన్నారు. ఈ సందర్భంగా 50 మందికి క్షయ నిర్ధారణ పరీక్షలు చేసి, ఎక్సరేలు తీశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, ఫార్మసిస్ట్ ఆఫీసర్ నారాయణ, సీనియర్ క్షయ సూపర్వైజర్ శశికాంత్, ల్యాబ్ టెక్నీషియన్ చెన్నకేశవులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడిన వ్యక్తుల అరెస్ట్



**నస్పూర్, మే 6, (జనం సాక్షి):** నస్పూర్ మండల పరిధిలో పేకాట ఆడుతున్న ఆరు గురు వ్యక్తులు మంగ ళవారం సిసిసి నస్పూర్ పోలీసులకు పట్టుబడ్డారు. నస్పూర్ ఎస్సై యు ఉపేం దర్ రావు తెలిపిన వివ రాల ప్రకారం సుందర య్య కాలనీలోని ఇరుగా దిండ్ల రవి ఇంట్లో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఇం ట్లోకి ప్రవేశించగా సల్లూరి రాజ్ కుమార్, కలకోట శ్రీనివాస్, ఇరుగాదిండ్ల కి షోర్, లగిశెట్టి సాయికు మార్,బొజ్జం రాజు, ఇరు గాదిండ్ల రవి పేకాట ఆడు తూ పట్టుబడ్డారు.వారి వద్ద నుండి 26,770 రూపాయల నగదు,6 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామని,ఈ మేరకు కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి





**వరంగల్ ప్రతినిధి, మే 6 (జనంసాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, మామూనూర్ డివిజన్ పరిధిలోని మామూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను పరిశీలించారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసిపి తిరుపతి ఇన్స్‌స్పెక్టర్లు రమేష్,రాఘవేందర్, మహేందర్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.



## గూడూరు లో ఘనంగా చత్రపతి సాహు మహారాజ్ 103వ వర్ధంతి

**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనం సాక్షి):** గూడూరు మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో చత్రపతి సాహు మహారాజ్ 103వ వర్ధంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో దళిత బహుజనులను బ్రాహ్మణుల పెత్తనం నుంచి విముక్తి చేయడానికి సైదాంతికంగా పాలనాపరంగా మహాత్మా జ్యోతిబాపూలే చత్రపతి శివాజీల వారసుడిగా కృషిచేసి భవిష్యత్తు భారతావనికి సామాజిక న్యాయ ప్రజాస్వామిక తాత్విక పునాదిని ఏర్పరచి ప్రజలలో రాజుగా మిగిలిపోయిన మహానీయుడు రాజశ్రీ చత్రపతి సాహు మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయనం వేదిక ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న మండల అధ్యక్షులు చుంచ బాలయ్య ఎంఆర్సి సిబ్బంది సుధాకర్ సంపత్, దళిత రత్న అవార్డు గ్రహీత బోడ ఎల్లయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గాలివానకు నేలరాలిన మామిడి

**భీమదేవరపల్లి, మే 6 (జనంసాక్షి) :** ఈదురు గాలులతో కూడిన వానకు మామిడి కాయలు నేల పాలు కావడంతో రైతు లబోదిబోమంటున్నాడు భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సాయంత్రం ఉన్నట్లుండి ఉరుములు, మెరుపులతో విపరీతమైన ఈదురుగాలులు వీశాయి. విపరీతంగా రాళ్ల వర్షం కురిసి కొపురీర్ గామానికి చెందిన గద్ద కుమారస్వామికి ఉన్నటువంటి ఐదు ఎకరాలు మామిడి తోటలో కాయలు నేల రాలాయి.అసలే ఈ ఏడాది అంతా మాత్రమే కాసిన గాలి వానకు పూర్తిగా కాయలు నేలరాలడంతో తీవ్ర అవేదన వ్యక్తం చేశాడు, సంబధిత అధికారులు గ్రామాల్లో పర్యటించి,నష్టపోయిన రైతులను నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి, రైతులను ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని వినతి

**పరకాల, మే 6 (జనం సాక్షి):** విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ మంగళవారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి క్యాంప్ కార్యాలయంలోఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, పరకాల పట్టణంలో ఎస్సీ బాయ్స్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మించాలని, పరకాల పట్టణంలో ఉన్న ఎస్ఎంహెచ్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని పరకాల ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవం సభకు వెళ్లారని దివ్యాంగుడికి ఇందిరమ్మ ఇల్లు కట్

**భీమదేవరపల్లి, మే 06(జనం సాక్షి) :** బీఆర్ఎస్ రజతోత్సవం సభకు పోతే ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం ఏందని గ్రామంలో స్థానికులు చర్చగా మారింది..?ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగాయని గ్రామ స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమాన్ని చేపట్టింది.స్థానిక మంత్రి సభలలో ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు,పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇవ్వాలని అంటున్నారు.ఇందిరమ్మ ఇల్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేదని చెప్తున్నారు.కానీ మండలంలోని జరిగేది ఇది రజతోత్సవం సభకు వెళ్లడంతో దివ్యాంగుడుకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆడుకున్న ఘటన భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన కొమ్ముల ప్రసాద్,దివ్యాంగుడు ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో దివ్యాంగుని పేరు తొలగింపు ఇల్లు లేక గత రెండు సంవత్సరాల నుండి బతుకుతున్నం ఇందిరమ్మ ఇల్లుకు మేము అర్హులం కాదా...? ముగ్గురు పిల్లలతో కమిటీ హాల్లో తలదాచుకుంటున్నారు.ఇందిరమ్మ ఇంటి కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేరు రాకపోవడంతో తమకు ఇల్లు ఎందుకు రాలేదని



కార్యదర్శి ని అడిగితే స్థానిక కాంగ్రెస్ నేతలు అడుగుమన్నారు. సమాధానం చెప్పవలసిన గ్రామ కార్యదర్శి ఇలా చెప్పడం ఏందని గ్రామంలో స్థానికులు చర్చించుకుంటున్నారు. కానీ ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లి ఎంపీడీవో ను నేను అడిగాను ఆ అధికారి అది కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ వాళ్ళు నిర్ణయించారు.నాకు ఏమి సంబంధం లేదు అన్నారు. ఒక మండల అధికారి అయి ఉండి ఇలా సమాధానం చెప్పి,మీరు ఎక్కడ ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోమన్నారు. ఇప్పటికైనా పై అధికారులు హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని చర్య తీసుకొని నాకు న్యాయం చేయాలని నా కుటుంబం మంత్రిని వేడుకుంటున్నాం.

# స్టేషన్ ఘన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కోతి వేణు

**స్టేషన్ ఘన్పూర్, మే 06 ( జనం సాక్షి ) :**లయన్స్ క్లబ్ ఆఫ్ ఘనపూర్ స్టేషన్ నూతన అధ్యక్షుడిగా లయన్ కోతి వేణు ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఘనపూర్ స్టేషన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ ఘనపూర్ సర్వ సభ్య సమావేశము లయన్స్ భవన్ లో అధ్యక్షుడు లయన్ అంబటి కిషన్ రాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించనైనది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ స్టేషన్ఘన్పూర్ కు 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గంను లయన్స్ భవన్ లో సర్వ సభ్య సమావేశములో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. క్లబ్ ఎన్నికల ప్రకియను లయన్ పి వెంకటేశం, పిడిజి లయన్ కొత్తపల్లి జాన్ బన్నీ,ఎస్వీడీజీ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి, తదితర సభ్యుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. 2025-26 సంవత్సరానికి క్లబ్ అధ్యక్షుడుగా లయన్ కోతి వేణు, కార్యదర్శిగా లయన్ దుస్స నరేష్, కోశాధికారిగా లయన్ కోతి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొనైనది. పూర్తి స్థాయి కార్యవర్గం అధ్యక్షుడు లయన్ కోతి వేణు, ఉపాధ్యక్షు లు లయన్ కౌకోటి రాంకిషన్,లయన్ నాయిని విజయ్



చందర్, కార్యదర్శి దుస్స నరేష్, కోశాధికారి లయన్ కోతి అశోక్ లను ఎన్నుకున్నారు. క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లయన్ పిల్లలమర్రి వెంకటేశం, మెంబర్షిప్ చైర్ పర్సన్ లయన్ ఆమంచ మధుసూధన్, మార్కెటింగ్ చైర్ పర్సన్ లయన్ పోత్కు నురి వేణు, సర్వీస్ చైర్ పర్సన్ లయన్ వేముల తిరుమల శ్రీనివాస్,క్వెస్ట్ చైర్ పర్సన్ లయన్ గుండేటి సంపత్,పిడబ్ల్యుసి చైర్ పర్సన్ లయన్ యం మంజుల ,క్లబ్ ఐటీ చైర్ పర్సన్ లయన్ సామల ఉపేందర్,డైరెక్టర్లు,పూర్వ అధ్యక్షులు అందరు నూతనముగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అందరు అభినందనలు తెలిపారు.

## జిల్లా యూనియన్ అధ్యక్ష ఎన్నిక



**భూపాలపల్లి, మే 6 (జనం సాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్ర లో తెలంగాణ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ ( సూపర్వైజర్) జిల్లా యూనియన్ ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా పూర్తి కమిటీని అధ్యక్షులు మిగతా సభ్యులను స్టేట్ యూనియన్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి , స్టేట్ యూనియన్ సభ్యులు పద్మ , భద్రమ్మ , లా అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ లో ఎంపికైన ప్రెసిడెంట్ వి సంధ్య, వైస్ ప్రెసిడెంట్, వి అరుణ, సెక్రటరీ కే శివరాణి, జాయింట్ సెక్రటరీ పి లక్ష్మి, ట్రెజరరీ కే రజిత, సభ్యులుగా సరోజన, రమాదేవి, అరుణ, రజిత, నాగరాణి, అప్సర, సుజాత, వీణ, రమాదేవి లను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కమిటీ మీటింగ్ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రేడ్ వన్ గ్రేడ్ 2 ఈవోలు ( సూపర్వైజర్) తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు ఉపేందర్‌కు ఘన సన్మానం

**స్టేషన్ ఘన్పూర్, మే 06 ( జనం సాక్షి ) :** భారతీయ జనతా పార్టీ చిల్పూర్ మండల అధ్యక్షుడు గా నష్కల్ గ్రామానికి చెందిన గంటే ఉపేందర్ యాదవ్ రెండోసారి



ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైనటువం టి గంటె ఉపేందర్ యాదవ్ ని చిల్పూర్ మండల బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, జిల్లా నాయకులు భూక్య అనిల్ నాయక్,బిజెవైయం మండలఅధ్యక్షుడు తోట రంజిత్, బూత్ అధ్యక్షులు దామెర ప్రశాంత్,దామెర వంశీ, కన్నె బోయిన అఖిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతుకు భరోసా

● డివిజన్ హార్టికల్చర్ అధికారి సుస్మిత

**భీమదేవరపల్లి, మే 06(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో ఉద్యాన శాఖ,కే ఎన్ బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులు గోపాల్ రెడ్డి ఆయిల్ ఫామ్ క్షేత్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హార్టికల్చర్ అధికారి సుస్మిత మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుచేసే రైతులు ఆందోళనపడాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ 100% భరోసా కల్పిస్తుంది అని తెలిపారు ఎరువుల, నీటి యజమాన్యపద్ధతులు, డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు, వేసవిలో ఆయిల్ పామ్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది.ఆయిల్




ఫామ్ సాగు చట్టబద్ధతతో కూడుకున్నదని రైతులు సందేహ పడాల్సిన అవసరం లేదని మంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడికి కృషి చేయాలని అన్నారు. ఇంకా 2025-26 సంవత్సరంకు కొత్తగావిస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు.కేన్ బయో సెన్సెస్ డిస్టిక్ మేనేజర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ సాగు చేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు ఆయిల్ ఫామ్ టన్నుకు ధర 20000 ఉంది అని తెలిపారు.ఆయిల్ ఫామ్ రైతులు ఆందోళన పడవద్దు అనిప్రస్తుతానికి రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు,ఎల్కతుర్తి మండలంలోని బావుపేట్ గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.త్వరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని కూడా ములుగులో నిర్మిస్తామని తెలిపారు. కొత్తగా సాగు చేసే రైతులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మహిపాల్, జైన్ ఫీల్డ్ ఆఫీసర్ శివ రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాలు



**భూపాలపల్లి, మే 6 (జనం సాక్షి):** విద్యుత్ భద్రత వారోత్సవాలు భూపాలపల్లి డివిజన్ నందు నిర్వహించారు ఈ సందర్భంగా భద్రత వారోత్సవాలను ఉద్దేశించి టీజీ ఎంపీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్/ హెచ్ ఆర్ డి ఇంచార్జి డైరెక్టర్/ఆపరేషన్స్ టి. మధుసూదన్ మాట్లాడాడు. ప్రతి ఒక్కరూ కూడా విధి నిర్వహణలో జాగ్రత్త వహించాలని సిఎండి ఆదేశానుసారం ఎల్ సి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే సిబ్బంది రైతులకు నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడాలని కోరారు అనంతరం భద్రతా వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరించి సిబ్బందితో ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ వారోత్సవాలు మే ఒకటి నుంచి 7 తారీఖు వరకు కొనసాగుతాయి.ఈ కార్యక్రమంలో డి ఈ సి.పాపి రెడ్డి, టి.వెంకటేశం, ఏడిఈ డి. నాగరాజు ఏఈ లు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

● మాజీ ఎంపీటీసీ ఎన్నకూస కుమార్

**స్టేషన్ ఘన్పూర్, మే 06 ( జనం సాక్షి ) :** సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ ఎన్న కూస కుమార్ అన్నారు.చిల్పూర్ మండలంలోని వెంక టాద్రిపేటగ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో కుమార్ మాట్లాడు తూ సోషల్ మీడియా ద్వారా కొంతమంది కావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిఏ రాకేష్ ని కావాలనే భధ నం చేస్తున్నారని అన్నారు. మా గ్రామంలో ఇప్పటివరకు గీతాంజలి అనే పేరుగల వ్యక్తి ఎవరూ లేరని వారికి సంబంధించిన భూముల పంచాయతీలు ఎలాంటివి లేకుండా వారి ఆధారాలు ఇంటిపేరు కూడా లేకుండా కావాలనే కొన్ని గ్రూపులలో ఫార్వర్డ్ మెసేజ్ లు పంపు తూ ఆయన వ్యక్తిగత ఇమేజ్ ని దెబ్బ తీయడానికి ప్రయత్నం చేస్తున్నారనిఅన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ప్రచారాలను ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీనాయకులు వడ్డేపల్లి పవన్,కనుక మధు, వెంకట్ రెడ్డి, సంపత్ రెడ్డి, భాస్కర్,కనకం రవి,ప్రసాద్, రమేష్, శీను, రఘు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుపోవాలి

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు

**ములుగు ప్రతినిధి, మే 06(జనంసాక్షి) :** ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తాడ్వాయి మండలంలోని కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ గ్రామాలలో అవగాహన కార్యక్రమాల ద్వారా ఆశా కార్యకర్తలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. రక్తపోటు మధుమేహం క్యాన్సర్ లాంటి పరీక్షల ప్రాముఖ్యతను వివరించి నాలుగో విడత స్క్రీనింగ్ పరీక్షలకు ప్రజలు ముందుకు వచ్చేటట్లు చూడాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలని, దానితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పోషకాహార ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవాల లాభాలను, తల్లిపాల ప్రాముఖ్యతను ,వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతలను ప్రజలకు వివరించి ప్రభుత్వ సేవలను వినియోగించుకునేటట్లు చేయుటలో ఆశా కార్యకర్తల ప్రాముఖ్యత ఎంతో ఉందని తెలియజేశారు. జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఆశా కార్యకర్త తమ విధిగా, 10 తెమడ పరీక్షల చొప్పున చేయించాలని, టీబి వ్యాధిగ్రస్తులుగా నిర్ధారణ అయినవారికి, టీబి మందులను అందజేసి, టీబి



వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను, ఐవి ఫ్లూయిడ్స్ మరియు ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉండేటట్లు చూడాలని వైద్యాధికారికి మరియు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్, సూపర్వైజర్స్ పద్మ, బాలు నాయక్, ఆరోగ్య కార్యకర్త సీతారాం నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ పండు, ఫార్మసిస్ట్ వెంకట్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి ఆవరణంలో ఉన్న టీ హబ్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను రికార్డులను పరిశీలించినారు. సమయపాలన పాటించాలని, లేనియెడల సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలియజేశారు.

## ఏరియా హాస్పిటల్లో అందుబాటులో కూల్ వాటర్



**భూపాలపల్లి, మే 6 (జనం సాక్షి):** భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ లో నూతనంగా సింగరేణి ఉద్యోగులకు హాస్పటల్ సిబ్బందికి వేసవిలో త్రాగడానికి కూల్ వాటర్ ను జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అందుబాటులోకి తీసుకొచ్చారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పేషెంట్లు వారి బందువులకు చల్లని మంచి నీరు అందించాలన్న ఉద్దేశంతో కూల్ వాటర్ అందించిన ఉద్దేశంతో ప్రారంభించారు తరువాత ఈ సందర్భంగా ఏం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ ని హాస్పిటల్ లో ప్రతి ఉద్యోగికి ఉద్యోగి కుటుంబానికి త్వరగా వైద్యం అందేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ , ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి , ఐ ఎన్ టి యు సి, మహిళా విభాగం అధక్షురాలు మద్దినేని శేషారత్నం, డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానకు నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

● మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు..



**ఖానాపురం, మే 6 (జనంసాక్షి):** ఇటీవల కురిసిన వడగండ్ల వాన వల్ల వరి పంట నష్టపోయి రైతులను ప్రభుత్వం పరిహార అందించి ఆదుకోవాలని ఖానాపురం మండల మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వడగండ్ల వాన వల్ల రైతులు ఇక్కట్ల పాలు అవుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏసీ కార్లలో తిరుగుతూ ఫంక్షలకు హాజరవుతున్నారని వారు విమర్శించారు. కానీ రైతుల పొలాలను పరిశీలించేందుకు సమయం కేటాయించడం లేదని వారు వాపోయారు. స్థానిక నాయకత్వం కనీసం రైతులను పరామర్శించి రైతులను ఓదార్చే పరిస్థితి లేకుండా సొంత వ్యాపారాలని చూసుకోవడం సరిపోతుందన్నారు. స్థానిక రైతు వేదికలో కలెక్టర్ కి జరిగిన నష్టాన్ని నివేదిక ద్వారా ఇవ్వడానికి వెళు తుంటే మా పార్టీ కార్యాలయంలో పోలీసుల పహారాలో మమ్మల్ని బయటికి రాకుండా చేశారని, రైతు పక్షపాతిగా పనిచేసే తమను నిలుపుదల చేయడం ఎంతవరకు సబవని వారు ప్రశ్నించారు. ఇదే వేదికపై స్థానిక ఎమ్మెల్యే పంట నష్టం సర్వే చేయించి రైతులందరికీ పంట నష్ట పరిహారం ఇస్తానని చెప్పి రైతులచే చప్పట్లు కొట్టించుకున్నాడని,. నేటి వరకు ఒక ఎకరా కూడా సర్వే చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.కోతకొచ్చిన పొలాలలో నీరుచేరి కోతకు వీలు గాని సందర్భంలో రైతులను ఓదార్చని స్థానిక కాంగ్రెస్ నాయకత్వం రైతులను నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు.గతంలో మా ప్రభుత్వ హయాంలో అధిక వర్షాలు పడడం వల్ల పంట నష్టపోయిన రైతులను ఓదార్చి మాజి శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రతి గ్రామాన్ని సందర్శించి 15 రకాల పంటలకు 9 కోట్ల రూపాయలను పంట నష్టపరిహారం కింద రైతులకు చెక్ ల ద్వారా అందించడం జరిగింది. వీరికి రైతులపై ప్రేమ ఉంటే పాకాల వాగు పై ఉన్నటువంటి బ్రిడ్జి నుండి మంగళవారిపేట బ్రిడ్జి వరకు పంటను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరా ఒక్కంటికి 25 వేల రూపాయలు అన్నదాతలకు పరిహార అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు నష్టం పరిహారం అందిస్తారో - బ్రోకర్ హామీలకు కేరాఫ్ అడ్రసుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెప్పుకుంటారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నమని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్కే మౌలానా బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరే సుధాకర్,భూసా అశోకు, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, బోడ పూలు, బంధారపు శ్రీనివాస్, నాగరాజు, రామస్వామి, వల్లెపు రాములు, కోరే రాము, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగికి పదోన్నతి



**భూపాలపల్లి, మే 6 (జనం సాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణిలో పని చేస్తూ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ డీ గా పదోన్నతి పొందిన జి రఘుపతి ని ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. జిఎం కార్యాలయంలో లో జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత భూపాలపల్లి ఏరియా లో వారు పని చేసిన కాలంలో వారితో ఉన్న అనుబంధాన్ని అధికారులు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం కవింద్ర, ఏ జి ఎమ్ ఐ ఈ డి జ్యోతి, డీజీఎం ఫైనాన్స్ సురేఖ, ఇంచార్జి ఏరియా ఇంజనీర్ అరుణ్ ప్రసాద్, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, విటిసి మేనేజర్ రామన్ పటాక్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు విచారకరం



**మరిపెడ మే 6 (జనంసాక్షి) :** ఉద్యోగులు బోన సులడగ ట్లేదు, సంక్షేమ పథకాలు ఆపి జీతాలు పెంచమనట్లేదని మాకు రావాల్సిన డిఎలు ప్రకటించాలని, మేము దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములే అవసరానికి మాకు ఇవ్వమని అడుగుతున్నామని మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి,మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైరైన ఉద్యోగులకి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 14 నెలలుగా ఎదురుచూస్తున్నారని అవి ఈ ఆర్థిక సంవత్సరంలో క్లియర్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఇప్పుడు మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను పలుచన చేయడం విచారకరమని అన్నారు. ఈ సమావేశంలో పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ పిఆర్టీయూ బాధ్యులు వెరమరెడ్డి నర్సిరెడ్డి,దోమల లింగన్న, గండి కరుణాకర్, యాదగిరి, భరత్, హరి, వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**మహబూబాబాద్ బ్యూరో, మే 06(జనం సాక్షి):** జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ బేతమల్ల సహదేవ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న అర్హులైన నిరుపేద జర్నలిస్టులందరికీ గత ప్రభుత్వాలు ఇంటి స్థలంతో పాటు గృహాలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కాయని అన్నారు. గత ప్రభుత్వం అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇస్తామని కాలయాపన చేసి జర్నలిస్ట్ లను మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయం ముందు ఆందోళన చేయడం జరిగిందన్నారు. ఆ క్రమంలో రాంచంద్రునాయక్ సంఘీభావం తెలిపిన ఆయన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి డోర్నకల్ నియోజకవర్గంలో గెలుస్తే ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీ వీరభద్రస్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే గా గెలుపొందిన డా. రాంచంద్రునాయక్ ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ అనుగోజు పూర్ణచంద్రరావు, గండమాల రోషయ్య, పొన్నేబోయిన వెంకన్న, కమాటం నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పిస్తా

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, మే 06(జనంసాక్షి):** ప్రయాణికుల సౌకర్యార్థం కోసం బస్టాండ్లో సౌకర్యాలు కల్పిస్తానని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రం లోని బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రయాణికుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్లో ప్రహరి గోడ నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ బస్టాండ్ భూ దాతల సహకారంతో 38 ఏండ్ల క్రితం నిర్మించినప్పటికి వినియోగంలోకి రాలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే బస్టాండ్ ను దాతల సహాయంతో వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రహరి గోడ నిర్మాణంతో పాటు ప్రయాణికుల కోసం మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఆమె వెంట ఎస్సై లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, వీరమనేని యాకంతరావు, కమ్మగాని నాగయ్య, బైరు భార్గవ్, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, గోనె మహేందర్, ఎండి సలీం, మాదాసు హరీష్, తదితరులు ఉన్నారు.



## సీఎం ఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**ఖానాపురం, మే 6 (జనంసాక్షి) :** నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 41 వేల 5 వందల రూపాయల చెక్కును ఖానాపురం మండలం రాగంపేట కు చెందిన కుందెనపెల్లి పురుషోత్తం కుటుంబ సభ్యులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యర్ల జగన్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు. పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

**స్టేషన్ ఘన్పూర్, మే 06 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని శ్రీస్వామివారికి అష్టదళ పాద పద్మారాధ న పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు-కిరణ్మయి దంపతులు 516రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాలనుండి భక్తులు అధిక సంఖ్య లోపాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదము లు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కిరణ్మయి, కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యు లు, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్,ప్రధాన అర్చకు డు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యు లు, కృష్ణమాచార్యులు రికా ర్డు అసిస్టెంట్ వీరన్న, ఆల య సిబ్బంది విశాల్, రాజశేఖర్, మహేష్, కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.



# ఉద్యోగులపై మానవీయ కోణంలో ఆలోచించండి

- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ



**మహబూబాబాద్ బ్యూరో మే 6( జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ విలేకరులతో మేము ఎలాంటి బోనసులు అడగడం లేదు, జీతాలు పెంచమనటం లేదు, 75 సంవత్సరాల స్వాతంత్ర్య కాలంలో భారతదేశంలో ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులకు, భారతదేశంలోని 28 రాష్ట్రాలలో తెలంగాణలో తప్ప మిగతా 27 రాష్ట్రాలలో 6 నెలలకు ఒకసారి డి ఎ 5 సంవత్సరాలకు ఒకసారి పిఆర్ సి ఇస్తున్నారు. భారతదేశంలో తెలంగాణలోనే ప్రస్తుతం 5 డి ఎ లు బాకీ పడ్డది, పి ఆర్ సి కూడా ఇవ్వవలసిన ఉన్నది. మిగతా 27 రాష్ట్రాలలో డి ఏ లు, పి ఆర్ సి లు ( 3 లేదా 4 రాష్ట్రాలలో మినహా ) పెరుగుతున్న నిత్యావసర ధర సూచి కనుగుణంగా రాజ్యాంగం సూచన మేరకు ఇవ్వవలసిందే, ఇస్తున్నారు. మీరు మాకు కొత్తగా ఏమీ ఇవ్వడం లేదు మేము అడగడం లేదు. 27 రాష్ట్రాలలో ఇస్తున్నప్పుడు మన తెలంగాణ ప్రభుత్వం ఎందుకు ఇవ్వదు. 27 రాష్ట్రాలలో ఏ విధంగా ఇస్తున్నారో ఆ రాష్ట్రాల సీఎం ను అడగండి. 27 రాష్ట్రాలలో సీఎం లు ప్రజలను పరిపాలిస్తలేరా. అక్కడ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,పథకాలు, ఆపేసారా. సీఎం మీరు చాలా రాజకీయ భవిష్యత్తు ఉన్న చురుకైన రాజకీయ నాయకులు, మా ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టకండి, ఇంకొకసారి మా గురించి ఆలోచించండి. మాకు రావలసిన 5 డి ఎ లు, పి ఆర్ సి మరియు అనారోగ్యం కోసం, ఇంటి నిర్మాణం కోసం, పిల్లల చదువులు పెళ్లిళ్ల కోసం, మా కష్టార్జితం నుండి దాచిపెట్టిన సొమ్మును కూడా పెండింగ్లో పెట్టి మమ్ముల్ని ఇబ్బందులు గురిచేస్తున్నారు. ఉద్యోగులతో వైరం పెట్టుకున్న గత పాలకుల చరిత్ర ఒకసారి తిరగవేయండి మీకు కనువిప్పు కలిగే విషయాలు అవగతం అవుతాయి. పాలకులు, ఉద్యోగులు ఒకటే కుటుంబం అంటూనే ఆ కుటుంబానికి పెద్దవారైన మీరు మానవీయ కోణంలో ఆలోచించాలి అని తెలియపరుస్తున్నాం. కరోనా సమయంలోనే ఆర్థిక పరిస్థితుల రాబడి తగ్గి 1వ తేదీన జీతాలు రాలేదు. అంతకు ముందు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విభజన జరిగిన తర్వాత తెలంగాణలో జీతాలు గాని, డి ఎ లు గాని, పి ఆర్ సి గాని సకాలంలో వచ్చేవి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే మనకు 1వ తేదీన జీతాలు ఇస్తున్నానని పదే, పదే అంటున్నాడు. సహృదయంతో ఉద్యోగుల సమస్యలను మాకు రావలసిన బకాయిలను పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరి ఇప్పించి ఉద్యోగ, ఉపాధ్యాయులను ఆదుకోవాలని కోరారు. వెంటనే జేఏసీ ప్రతినిధులతో, ఉపాధ్యాయ సంఘ బాధ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో పి ఐ ఎఫ్ టి ఓ ఉపాధ్యక్షులు పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు బి.గీత,మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు భూక్యా రామోజీ నాయక్, కె సుజాత పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, గుగులోత్ హల్యా నాయక్, వై. ఉమాదేవి, కీర్తన రెడ్డి, కె .కనకయ్య, శ్యామల దేవి, నాగరాజు, కౌసల్య, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- బస్సు డిపో పనులపై కలెక్టర్‌కు బిజెపి వినతి
- బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు



**ములుగు ప్రతినిధి, మే 06(జనంసాక్షి) :** మంగళవారం బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత సమక్షంలో ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి మండలాల బిజెపి ముఖ్య నాయకులు కలిసి ఏటూరునాగారం బస్సు డిపో ప్రారంభించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి కలిసి వినతి పత్రం అందచేయ్యడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు జాడి రామరాజు నేత మాట్లాడుతూ బస్సు డిపో ప్రారంభించి 6నెలలో పూర్తి చేస్తామని డిసెంబర్ 2024లో పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పూర్తి చేస్తా అని చెప్పి 6నెలలు పూర్తి అయ్యింది కాబట్టి ఈ రోజు ఏటూరునాగారం బస్సు డిపో గురించి అదనపు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్, కన్నాయిగూడెం మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గద్దల హరిబాబు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్, తాడ్వాయి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మాంతరెడ్డి, కుమ్మరి సత్యం, జనగాం ఆనంద్, కర్రె సంపత్, వాజ్ పేయి, ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.40 లక్షలతో ములుగు జిల్లా గ్రంథాలయ అభివృద్ధి

- అన్ని మండలాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తా : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



**ములుగు ప్రతినిధి, మే 06(జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని రూపాయలు 40 లక్షలతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు సకల సౌకర్యాలు కల్పించేందుకుగాను ఆయన మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ ల సహకారంతో నిధులు తీసుకువచ్చి గత మూడు నెలలుగా అభివృద్ధి పనులను చేపడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రూ 20 లక్షలు గ్రంథాలయ భవన నిర్మాణానికి మంజూరు కాగా పనులు జరగలేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి సీతక్క బాధ్యతలు తీసుకున్నాక బానోత్ రవి చందర్ ఆధ్వర్యంలో గ్రంథాలయం భవన నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ప్రధాన భవనానికి రూపాయలు 20 లక్షలు, షెడ్డు నిర్మాణానికి రూ 5 లక్షలు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ 6 లక్షలు, ప్రహరీ గూడ నిర్మాణానికి రూ 5 లక్షలు నిధులు మంజూరు చేయబడ్డాయి. ఇట్టి నిధులతో గత కొద్ది రోజులుగా పనులు ముమ్మరం చేశారు. వేగవంతంగా పూర్తి చేయడానికి గ్రంథాలయ కమిటీ చైర్మన్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

**స్వంత ఖర్చులతో పాఠకులకు భోజనము, టి, స్నాక్స్.**

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బానోత్ రవిచందర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రంథాలయానికి పోటీ పరీక్షల నిమిత్తం విచ్చేస్తున్న విద్యార్థుల కోసం ఆయన తన సొంత ఖర్చులతో భోజన సౌకర్యం కల్పించారు. గత రెండు నెలల పాటు విద్యార్థులకు మధ్యాహ్నం పూట భోజనం అందించడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇంటికి వెళ్లే అవసరం లేకుండా సమయం ఆదా జరిగేది. ప్రస్తుతం గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు తన సొంత ఖర్చులతో ప్రతిరోజు టి, స్నాక్స్ అందజేసి తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు.

**గ్రంథాలయాల అభివృద్ధి నా లక్ష్యం : గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్.**

ములుగు జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి నా లక్ష్యమని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. ములుగులో ఆయన మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని మంత్రి సీతక్క సహకారంతో సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతున్నానని తెలిపారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అంచలంచెలుగా గ్రామాలలో సైతం గ్రంథాలయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని రవిచందర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.